నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్ నారాయణపేట

మంగళవారం 17 అక్టోబర్ 2023 TUESDAY, OCTOBER 17, 2023 | MAHABUBNAGAR NARAYANPET | పేజీలు PAGES : 12


- సీఎం కేసీఆర్ వెంట మరోసారి నడిచే అవకాశం ఇవ్వాలి
- దేశానికి అన్నపూర్ణగా మారిన తెలంగాణ
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి

8



తిరుమల శ్రీవారి శేషవాహన సేవలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## అఖండ విజయం సాధించాలి

వివరాలు IV లో..



జడ్చర్ల పట్టణంలో నిర్మించిన వంద పడకల దవాఖాన



విశాలంగా మారిన జడ్చర్ల-మహబూబ్‌నగర్ రహదారి



పందిరి గుట్ట వద్ద ఉన్న మిషన్‌భగీరథ నీటిశుద్ధి కేంద్రం

# జడ్చర్ల.. ప్రగతి ఖిల్లా

- అభివృద్ధికి కేరాఫ్‌గా మారిన నియోజకవర్గం
- సీఎం కేసీఆర్ నేతృత్వంలో రూ.కోట్ల నిధులతో ప్రగతి పరుగులు
- రహదారుల విస్తరణతో తొలగిన ఇబ్బందులు
- దవాఖానలతో చేరువైన వైద్య సేవలు
- మినీట్యాంక్‌బండ్‌లు, పార్కులతో ఆహ్లాదకర వాతావరణం
- 'ఉదండాపూర్'తో మారనున్న దశ
- ఫలించిన ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి కృషి

ఉమ్మడి పాలనలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న జడ్చర్ల నియోజకవర్గం నేడు ప్రగతికి ఖిల్లాగా మారింది. సీఎం కేసీఆర్ నేతృత్వంలో మంత్రి కేటీఆర్ సహకారంతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నిధుల వరద పారించారు. రూ.కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టడంతో రూపురేఖలు మారాయి. రోడ్ల విస్తరణ, కూడళ్ల సుందరీకరణ, పార్కుల ఏర్పాటుతో నూతన సొబగులు అద్దుకున్నది. రూ.30 కోట్లతో వంద పడకల వైద్యశాల, బస్తీ దవాఖానలు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలలో అధునాతన పరికరాలు ఏర్పాటు చేయడంతో పేదలకు వైద్యం చేరువైంది. మినీట్యాంక్‌బండ్ వద్ద వాకింగ్ ట్రాక్, సేద తీరేందుకు కుర్చీలు, పిల్లల కోసం ఆటవస్తువులు సమకూర్చడంతో ఆహ్లాదకర వాతావరణం నెలకొన్నది. పల్లెలు, పట్టణాల్లో మౌలిక వసతులు కల్పించారు. మన ఊరు-మన బడి కింద పాఠశాలల్లో అన్ని రకాల సదుపాయాలు సమకూర్చారు. జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధి పరుగులు పెట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పీఆర్ఎల్ఐలో భాగంగా నిర్మిస్తున్న ఉదండాపూర్ రిజర్వాయర్‌తో రైతులు, ప్రజల దశ మారనున్నది.

- జడ్చర్ల/జడ్చర్ల టౌన్, అక్టోబర్ 16



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## రాష్ట్ర సంపద పెంచుతాం

- ప్రజలందరికీ పంచాలన్నదే సర్కారు ధ్యేయం
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో గాలిలో కలిసిన ఆరు గ్యారెంటీలు
- అందరికీ బీమా సౌకర్యం చాలా గొప్పది..
- విలేకరుల సమావేశంలో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

8



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యం

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలకు నిద్రకరువు
- కేంద్రం సహకరించకున్నా పీఆర్ఎల్ఐ పూర్తి
- కాంగ్రెస్ పార్టీ చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలు..
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

8



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

## బడుగుల సంక్షేమాభివృద్ధికి తోడ్పాటు

- సీఎం కేసీఆర్ మాట ఇస్తే తప్పక నెరవేరుతుంది..
- అందరికీ సముచిత స్థానం కల్పిస్తాం
- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

8

## దొంగల భరతం పట్టాలి

- నీతి, నిజాయితీలకు పట్టం కట్టాలి
- కేసులతోనే కాలం వెళ్లదీసిన ప్రతిపక్షాలు
- పీఆర్ఎల్ఐతో రైతుల కాళ్లు కడుగుతా..
- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

8



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి